ప్రతిభ
ఈనాడు
శుక్రవారం 17 ఏప్రిల్ 2020 ■ email: help@eenadupratibha.net

# ఆ ఎన్నికల్లో ఒక్కొక్కరికి రెండు ఓట్లు!

**గ్రామాల అభివృద్ధిలో పంచాయతీరాజ్ వ్యవస్థ కీలకమైంది. స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజల ఉమ్మడి భాగస్వామ్యంతో ముందుకు సాగేందుకు ఈ వ్యవస్థ ఊతమిస్తుంది. ఈ నేపథ్యంలో పంచాయతీరాజ్ వ్యవస్థ అమలు తీరుపై పోటీపరీక్షార్థులకు అవగాహన అవసరం.**

## పంచాయతీరాజ్ వ్యవస్థ

మన దేశంలోని వివిధ రాష్ట్రాలు గ్రామీణ ప్రభుత్వాలైన గ్రామ పంచాయతీ, పంచాయతీ సమితి/మండల పరిషత్, జిల్లా పరిషత్‌ల పాలనను వివిధ పేర్లతో అమలు చేస్తు న్నాయి. పంచాయతీరాజ్ వ్యవస్థను సమర్థంగా అమలు చేసేందుకు ఆయా రాష్ట్రాలు వినూత్న విధానాలను అవలం బిస్తున్నాయి.



రచయిత
బంగారు సత్యనారాయణ
విషయ నిపుణులు

### గ్రామ పంచాయతీ..

సాధారణంగా అయిదు సంవత్సరాలకు ఒకసారి జరిగే ఎన్నికల ద్వారా 'గ్రామ పంచాయతీ' ఏర్పడుతుంది. ప్రతి పంచాయతీని పాలనా సౌలభ్యం కోసం వార్డులుగా విభజిస్తారు. గ్రామ పంచాయతీలో కనీస వార్డుల సంఖ్య 5, గరిష్ఠ వార్డుల సంఖ్య 21.

★ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రతి ఓటరు రెండు ఓట్లను వినియోగించుకుంటాడు. ఒక ఓటును వార్డు సభ్యుడిని, రెండో ఓటును సర్పంచిని ఎన్నుకునేందుకు వినియోగిస్తారు.

**వార్డుల విభజన**

| జనాభా | వార్డు సభ్యుల సంఖ్య (సర్పంచితో కలిపి) |
|---|---|
| 300 వరకు | 5 |
| 301 - 500 | 7 |
| 501 - 1500 | 9 |
| 1501 - 3000 | 11 |
| 3001 - 5000 | 13 |
| 5001 - 10,000 | 15 |
| 10,001 - 15000 | 17 |
| 15001 కంటే ఎక్కువ | 19 నుంచి 21 మంది |

**వివిధ రాష్ట్రాల్లో గ్రామ పంచాయతీకి ఉన్న పేర్లు (దిగువ స్థాయి అంచె)**

| రాష్ట్రం | గ్రామ పంచాయతీ పేరు |
|---|---|
| ఆంధ్రప్రదేశ్, తెలంగాణ | గ్రామ పంచాయతీ |
| జమ్మూకశ్మీర్ | హల్కా పంచాయతీ |
| అసోం | గాంవ్ పంచాయతీ |
| బిహార్ | కార్యాకారి సమితి |
| కేరళ, గుజరాత్ | గ్రామ పంచాయత్ |

**వివిధ రాష్ట్రాల్లో గ్రామ పంచాయతీ అధ్యక్షులు/ఉపాధ్యక్షుల పేర్లు**

| రాష్ట్రం | అధ్యక్షులు | ఉపాధ్యక్షులు |
|---|---|---|
| ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిశా | సర్పంచి | ఉప సర్పంచి |
| ఉత్తర్ ప్రదేశ్, త్రిపుర, మణిపూర్, పశ్చిమ్ బంగ | ప్రధాన్ | ఉప ప్రధాన్ |
| బిహార్ | ముఖియా | ఉప ముఖియా |
| జమ్మూకశ్మీర్ | సర్పంచ్ | నాయిబ్ సర్పంచ్ |
| కేరళ, అసోం, తమిళనాడు | ప్రెసిడెంట్ | వైస్ ప్రెసిడెంట్ |

**వివిధ రాష్ట్రాల్లో రెండో అంచె అయిన పంచాయతీ సమితి/మండల పరిషత్‌ల పేర్లు**

| రాష్ట్రం | పంచాయతీ సమితి పేరు |
|---|---|
| పశ్చిమ్ బంగ, బిహార్ పంజాబ్, హరియాణా | పంచాయతీ సమితి |
| ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక | మండల పరిషత్ |
| మధ్యప్రదేశ్ | జనపద పంచాయతీ |
| ఉత్తర్ ప్రదేశ్ | క్షేత్ర పంచాయతీ |
| అరుణాచల్ ప్రదేశ్ | అంచల్ కమిటీ |
| గుజరాత్ | తాలూకా పంచాయతీ |
| కేరళ | బ్లాక్ పంచాయతీ |

**వివిధ రాష్ట్రాల్లో పంచాయతీ సమితి అధ్యక్షులు/ ఉపాధ్యక్షుల పేర్లు**

| రాష్ట్రం | అధ్యక్షులు | ఉపాధ్యక్షులు |
|---|---|---|
| బిహార్ | ప్రముఖ్ | ఉప ప్రముఖ్ |
| పశ్చిమ్ బంగ | సభాపతి | ఉప సభాపతి |
| రాజస్థాన్ | ప్రధాన్ | ఉప ప్రధాన్ |
| కర్ణాటక | అధ్యక్షుడు | ఉపాధ్యక్షుడు |
| గుజరాత్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మధ్యప్రదేశ్, కేరళ | ప్రెసిడెంట్ | వైస్ ప్రెసిడెంట్ |

**వివిధ రాష్ట్రాల్లో జిల్లా పరిషత్‌ల పేర్లు**

| రాష్ట్రం | జిల్లా పరిషత్ పేరు |
|---|---|
| ఆంధ్రప్రదేశ్, తెలంగాణ పశ్చిమ్ బంగ, రాజస్థాన్ | జిల్లా పరిషత్ |
| అసోం | మొహకుమ్ కౌన్సిల్ |
| ఉత్తర్ ప్రదేశ్, కర్ణాటక, గోవా, కేరళ, తమిళనాడు | జిల్లా పంచాయతీ |
| జమ్మూకశ్మీర్ | డిస్ట్రిక్ట్ ప్లానింగ్ అండ్ డెవలప్‌మెంట్ బోర్డు |



## పోటీపరీక్షల ప్రత్యేకం

**ఇండియన్ పాలిటీ**

### నిర్మల్ గ్రామీణ పురస్కార్

మన దేశంలో స్థానిక స్వపరిపాలన సంస్థల పనితీరును ప్రోత్సహించేందుకు, నూరు శాతం వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం, పారిశుద్ధ్యం సాధించిన స్థానిక సంస్థలకు కేంద్ర ప్రభుత్వం 'నిర్మల్ గ్రామీణ పురస్కార్'ను అందిస్తుంది.

★ ఉత్తమ జిల్లా పరిషత్: రూ.25 లక్షల పారితోషికం
★ ఉత్తమ మాధ్యమిక వ్యవస్థ: రూ.15 లక్షలు
★ ఉత్తమ గ్రామ పంచాయతీ: రూ.7.5 లక్షలు

### పంచాయతీరాజ్ వ్యవస్థ - విభిన్న వ్యూహాలు

★ జాతీయ స్థాయిలో పంచాయతీరాజ్ మంత్రిత్వశాఖను 2004, మే 27న ఏర్పాటు చేశారు.
★ మన దేశంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి సంస్థల పని విధానంపై శిక్షణ ఇవ్వడానికి హైదరాబా ద్‌లో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ (NIRD)ను ఏర్పాటు చేశారు.
★ కేంద్ర పంచాయతీరాజ్ మంత్రిత్వశాఖ స్థానిక సంస్థల ప్రతినిధులకు శిక్షణ ఇవ్వడానికి ఇందిరాగాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ (IGNOU)తో ఒప్పందం కుదుర్చుకుంది
★ స్థానిక సంస్థల ప్రతినిధులకు 'గ్రామ్‌శాట్' (Gramsat) అనే ఉపగ్రహ చానల్ ద్వారా శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తున్న రాష్ట్రం కర్ణాటక.

**వివిధ రాష్ట్రాల్లో జిల్లా పరిషత్ అధ్యక్షులు/ ఉపాధ్యక్షుల పేర్లు**

| రాష్ట్రం | అధ్యక్షులు | ఉపాధ్యక్షులు |
|---|---|---|
| ఆంధ్రప్రదేశ్, తెలంగాణ పంజాబ్, తమిళనాడు జమ్మూకశ్మీర్ | ఛైర్మన్ | వైస్ ఛైర్మన్ |
| గుజరాత్, కేరళ, ఒడిశా | ప్రెసిడెంట్ | వైస్ ప్రెసిడెంట్ |
| కర్ణాటక, బిహార్ | అధ్యక్షుడు | ఉపాధ్యక్షుడు |
| పశ్చిమ్ బంగ, త్రిపుర | సభాపతి | సహకార సభాపతి |

★ తమ రాష్ట్రంలో ఎస్సీ వర్గాలు లేకపోవడంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో వారికి రిజర్వేషన్లు రద్దుచేసిన రాష్ట్రం అరుణాచల్‌ప్రదేశ్.
★ స్థానిక సంస్థల ప్రతినిధుల్లో 'జవాబుదారీతనాన్ని' పెంపొందించే లక్ష్యంతో నిఘా కమిటీలు ఏర్పాటు చేసిన రాష్ట్రం హిమాచల్‌ప్రదేశ్.
★ విలేజ్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ పేరుతో గ్రామీణ సంస్థ లను ఏర్పాటు చేసిన రాష్ట్రం హరియాణా.
★ గ్రామసభల ద్వారా ప్రభుత్వ పథకాలకు లబ్ధిదారులను ఎంపిక చేస్తున్న రాష్ట్రం కేరళ.
★ 1978 నుంచి స్థానిక సంస్థలకు క్రమం తప్పకుండా ఎన్నికలు నిర్వహిస్తున్న రాష్ట్రం పశ్చిమ్ బంగ.
★ స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు 50 శాతం స్థానాలు కేటాయించిన తొలి రాష్ట్రం బిహార్.
★ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటు వినియోగాన్ని తప్పని సరి చేస్తూ చట్టం చేసిన తొలి రాష్ట్రం గుజరాత్.
★ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు విద్యార్హతలు తప్పనిసరి చేస్తూ చట్టం తెచ్చిన తొలి రాష్ట్రం హరియాణా.
★ 'పీపుల్స్ ప్లాన్' పేరుతో ప్రణాళికా వికేంద్రీకరణను స్థానిక సంస్థల్లో అమలు చేస్తున్న రాష్ట్రం కేరళ.
★ మన దేశంలో నాలుగు అంచెల పంచాయతీరాజ్ వ్యవ స్థను అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం పశ్చిమ్ బంగ.
★ స్థానిక సంస్థల ప్రతినిధులు సమర్థంగా పనిచేయక పోతే వారిని రీకాల్ విధానం ద్వారా తొలగించాలని ప్రతిపాదించినవారు మహాత్మా గాంధీ.
★ స్థానిక సంస్థల్లో రీకాల్ విధానాన్ని అమలు చేస్తున్న తొలిరాష్ట్రం మధ్యప్రదేశ్.
★ కేరళ రాష్ట్రంలో గ్రామ పంచాయతీ పరిమాణం చాలా పెద్దదిగా ఉండటంతో ప్రతి వార్డుకు 'గ్రామసభ' లాంటి విభాగం ఉంటుంది.
★ భూ సంస్కరణల అమలు బాధ్యతను గ్రామ పంచా యతీలకు అప్పగించిన రాష్ట్రం పశ్చిమ్ బంగ.
★ రాష్ట్ర బడ్జెట్‌లో 35% నుంచి 40% నిధులను గ్రామ పంచాయతీలకు కేటాయించి, వాటిని ఎలా ఖర్చు చేయాలో ఆ సంస్థలకే స్వయం నిర్ణయాధికారం కల్పిస్తున్న రాష్ట్రం కేరళ.
★ మహిళలకు ప్రత్యేక గ్రామసభను నిర్వహిస్తున్న రాష్ట్రం మహారాష్ట్ర.
★ గ్రామీణ పారిశుద్ధ్యాన్ని గ్రామ పంచాయతీలకు అప్పగించి నూరుశాతం విజయం సాధించిన రాష్ట్రం పశ్చిమ్ బంగ. (మిడ్నాపూర్ గ్రామ పంచాయతీ)
★ జిల్లా స్థాయిలో సామాజిక, న్యాయ కమిటీలను ఏర్పాటు చేయాలని సిఫార్సు చేసిన కమిటీ జలగం వెంగళరావు కమిటీ.
★ జిల్లా ప్రణాళిక బోర్డుల ఏర్పాటు, పని విధానంపై అధ్య యనానికి 2007లో వి. రామచంద్రన్ కమిటీని ఏర్పాటు చేశారు.
★ వి.ఎస్. రమాదేవి అధ్యక్షతన 2000 సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం పంచాయతీరాజ్ వ్యవస్థను బలో పేతం చేసేందుకు తగిన సూచనలు చేయడానికి 'టాస్క్ ఫోర్స్'ను ఏర్పాటు చేసింది.

## మాదిరి ప్రశ్నలు

**1.** 'గ్రామ పంచాయతీ'లో ఉండే కనీస, గరిష్ఠ వార్డులను గుర్తించండి.
1) 5 - 21 2) 5 - 19 3) 3 - 21 4) 6 - 18

**2.** గ్రామ పంచాయతీలకు ఉన్న పేర్లకు సంబంధించి సరికాని జత?
1) ఆంధ్రప్రదేశ్, తెలంగాణ - గ్రామ పంచాయతీ
2) అసోం - గాంవ్ పంచాయతీ
3) బిహార్ - గ్రామ పంచాయత్
4) జమ్మూకశ్మీర్ - హల్కా పంచాయతీ

**3.** ఏ రాష్ట్రంలో గ్రామ పంచాయతీ అధ్యక్షుడిని సర్పం చ్‌గా, ఉపాధ్యక్షుడిని నాయిబ్ సర్పంచ్‌గా పిలుస్తారు?
1) పశ్చిమ్ బంగ 2) జమ్మూకశ్మీర్
3) కేరళ 4) మణిపూర్

**4.** ఏ రాష్ట్రంలో గ్రామ పంచాయతీ అధ్యక్ష, ఉపాధ్యక్షు లను ప్రధాన్, ఉప ప్రధాన్‌లుగా పేర్కొంటారు?
1) ఉత్తర్ ప్రదేశ్ 2) మణిపూర్, త్రిపుర
3) పశ్చిమ్ బంగ 4) పైవన్నీ

**5.** పంచాయతీ సమితికి ఉన్న పేర్లకు సంబంధించి కింది వాటిలో సరికాని జత?
1) ఆంధ్రప్రదేశ్, తెలంగాణ - మండల పరిషత్
2) బిహార్, పంజాబ్, హరియాణా - పంచాయతీ సమితి
3) మధ్యప్రదేశ్ - జనపద పంచాయతీ
4) కేరళ - నగర పంచాయత్

**6.** వివిధ రాష్ట్రాల్లో పంచాయతీ సమితికి గల పేర్లకు సంబంధించి సరికాని దాన్ని గుర్తించండి.
1) ఉత్తర్ ప్రదేశ్ - క్షేత్ర పంచాయతీ
2) అరుణాచల్ ప్రదేశ్ - అంచల్ కమిటీ
3) కర్ణాటక - బ్లాక్ పంచాయతీ
4) గుజరాత్ - తాలూకా పంచాయతీ

**7.** ఏ రాష్ట్రంలో పంచాయతీ సమితి అధ్యక్ష, ఉపాధ్యక్షు లను ప్రముఖ, ఉపప్రముఖ్‌లుగా పేర్కొంటారు?
1) బిహార్ 2) ఉత్తర్ ప్రదేశ్ 3) గుజరాత్ 4) రాజస్థాన్

**8.** అసోంలో జిల్లా పరిషత్‌ను ఏమంటారు?
1) జిల్లా పంచాయతీ 2) జిల్లా పరిషత్
3) మొహకుమ్ కౌన్సిల్ 4) ఉన్నత పరిషత్

**9.** 'నిర్మల్ గ్రామీణ పురస్కార్' నగదు పారితోషికానికి సంబంధించి సరికానిది?
1) ఉత్తమ గ్రామ పంచాయతీ: రూ.15 లక్షలు
2) ఉత్తమ మాధ్యమిక వ్యవస్థ: రూ.15 లక్షలు
3) ఉత్తమ జిల్లా పరిషత్: రూ.25 లక్షలు
4) ఉత్తమ గ్రామ పంచాయతీ: రూ.7.5 లక్షలు

**10.** మన దేశంలో పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 2001 మే 27 2) 2002 మే 27
3) 2003 మే 27 4) 2004 మే 27

**సమాధానాలు**

1-1; 2-3; 3-2; 4-4; 5-4; 6-3; 7-1; 8-3; 9-1; 10-4.